# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 సోమవారం 30 సెప్టెంబర్2024

Digital Edition


## నేటితో మహాలక్ష్మి పథకానికి మూడు వందల రోజులు.

ప్రజా గొంతుక డెస్క్



నేటితో మహాలక్ష్మి పథకానికి మూడు వందల రోజులు పూర్తయ్యాయని.. 90 కోట్ల మంది మహిళలు ప్రయాణించారని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు. కరీంనగర్ జిల్లా అంబేద్కర్ స్టేడియంలో ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులను సజ్జనార్ తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం సజ్జనార్ మాట్లాడుతూ.. చారిత్రాత్మక ప్రాంతం కరీంనగర్ జిల్లాలో పర్యావరణ హితమైన బస్ లని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. డిసెంబర్ 9 న మహాలక్ష్మి పథకం ప్రారంభం అయిందని గుర్తు చేశారు. ఈరోజు తో మహాలక్ష్మి పథకం మూడు వందల రోజులకి చేరిందన్నారు. ఇప్పటి వరకు 90 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని క్లారిటీ ఇచ్చారు. కరీంనగర్ లానే తెలంగాణ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ బస్ లని ప్రారంభిస్తామన్నారు. అనంతరం బస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్, వీసీ సజ్జనార్ ప్రయాణించారు. బస్సు ప్రయాణంలో ఏమైనా ఇబ్బందులు వున్నాయా అంటూ స్వయంగా మహిళలను అడిగి తెలుసుకున్నారు.

## బెంగాల్ కు కేంద్రం సాయం చేయడం లేదు

ప్రజా గొంతుక డెస్క్



పశ్చిమ బెంగాల్ ను వరదలు అతలాకుతలం చేయడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన వ్యక్తం చేశారు.బెంగాల్ ఉత్తరాది జిల్లాల్లో వరదల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రకృతి విపత్తును ఎదుర్కోవడానికి కేంద్రం నుంచి తమ రాష్ట్రానికి ఎటువంటి సహాయం అందట్లేదని ఆరోపించారు.తీవ్ర వరద ప్రభావాన్ని ఎదుర్కొంటున్న ఉత్తరాది జిల్లాలను పరిశీలించిన ముఖ్యమంత్రి.. సహాయచర్యలకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. “ఉత్తర బెంగాల్ వరదలతో కొట్టుమిట్టాడుతోంది. కూచ్ బెహార్, జల్పాయిగుడి.. తదితర జిల్లాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కోశి నది పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటం వల్ల ఇతర జిల్లాలు కూడా అతలాకుతలం అవుతున్నాయి” అని ఆమె అన్నారు. విపత్తును ఎదుర్కోవడానికి రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఎటువంటి సహాయాన్ని అందించట్లేదన్నారు. ఫరక్కా బ్యారేజీ నిర్వహణ పనులను సైతం చేపట్టట్లేదని.. దాని వల్ల అందులో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఉప ముఖ్యమంత్రిగా ఉదయనిధి స్టాలిన్

ప్రజా గొంతుక డెస్క్




తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టారు. ఇందులో భాగంగా ఆయన కుమారుడు, ప్రస్తుత మంత్రి ఉదయనిధి ఉప ముఖ్యమంత్రిగా నీ ప్రమోట్ అయ్యారు. మరో నలుగురిని మంత్రివర్గంలోకి తీసుకున్నారు. వీరితో తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి చెన్నైలోని రాజభవన్లో ఆదివారంనాడు ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కూడా హాజరయ్యారు. కొత్తగా మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన వారిలో ఇటీవల మనీలాండరింగ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన బెయిలుపై విడుదలైన వి.సెంథిల్ బాలాజీతో పాటు ఆర్.రాజేంద్రన్ (సేలం- నార్త్) గోవి చెళియన్ (తిరవిడైమరుదూరు), ఎస్.ఎం నాజర్ (అవడి) ఉన్నారు.

## ఎంతకాలం బ్రతికాం అని కాదు.. ఎలా బ్రతికాం అనేది ముఖ్యం

ప్రజా గొంతుక డెస్క్



విశాఖలో ఆంధ్రాయూనివర్సిటీ (ఏయూ) మాజీ రెక్టార్ ప్రొఫెసర్ ప్రసన్నకుమార్ 90 వసంతాల వేడుక నిర్వహించారు. అంకోసా హాలులో 'నవతీ ప్రసన్నం' పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, విశిష్ఠ అతిథిగా మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. సెంటర్ ఫర్ పాలసీ వ్యవస్థాపకులుగా, ఏయూ రెక్టార్గా, క్రికెట్, టెన్నిస్ వ్యాఖ్యాతగా ప్రొఫెసర్ ప్రసన్న కుమార్ సేవలు ప్రశంసనీయం అని అన్నారు. ఎంత కాలం బ్రతికాం అని కాదు.. ఎలా బ్రతికాం అనేది ముఖ్యం అని వెంకయ్య నాయుడు తెలిపారు. ఆనందకర జీవితం అందరూ కోరుకుంటారు.. దానిని సాధ్యం చేసుకోవడం గొప్పదని సూచించారు. వ్యక్తి ఆలోచనకు సానుకూల ధోరణి అవసరం.. యువకులు ప్రకృతితో కలిసి జీవించాలి, సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. మరణించిన తరువాత జీవించాలి అంటే సేవా కార్యక్రమాలు అలవాటు చేసుకోవాలి.. విశాఖలో తెన్నేటి విశ్వనాథం పరిచయంతో తన జీవిన శైలి మారిందని తెలిపారు. విశాఖలో ప్రముఖులు వల్ల తన జీవితంలో ఉన్నత శిఖరాలకు చూడగలిగానని అన్నారు.

## ప్రశాంత్ కిషోర్ కొత్త రాజకీయ పార్టీ

ప్రజా గొంతుక డెస్క్



రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కీలక ప్రకటన చేశారు. అక్టోబర్ 2న బీహార్లో కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించనున్నట్లు తెలిపారు. పార్టీ పేరు, నాయకత్వంతో సహా అన్ని వివరాలు ఆ రోజు వెల్లడిస్తానని చెప్పారు.రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కీలక ప్రకటన చేశారు. అక్టోబర్ 2న బీహార్లో కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించనున్నట్లు తెలిపారు. పార్టీ పేరు, నాయకత్వంతో సహా అన్ని వివరాలు ఆ రోజు వెల్లడిస్తానని చెప్పారు. 'జన సురాజ్' పేరుతో బీహార్లో పాదయాత్ర చేస్తున్న ప్రశాంత్ కిషోర్ ఆదివారం మీడియాతో మాట్లాడారు. ' అక్టోబరు 2న కొత్త పార్టీ 'జన సూరజ్'తోపాటు నాయకత్వ ప్రకటన గురించి మీరు తెలుసుకుంటారు. నేను నాయకుడిని కాదు. నాయకుడు కావాలని ఎప్పుడూ ఆశించలేదు. అక్టోబర్ 2న ఏర్పాటవుతున్న ఈ పార్టీకి నేనెప్పుడూ నాయకుడిగా ఉండను. ప్రజలు నాయకత్వ పాత్ర పోషించాల్సిన సమయం ఇది' అని అన్నారు.

## మహిళల ఆరోగ్యం కోసం మరిన్ని ఆసుపత్రులు

ప్రజా గొంతుక డెస్క్




మహిళల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం గచ్చిబౌలి స్టేడియంలో బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహనా కల్పించేందుకు ఏర్పాటు చేసిన 'పింక్ పవర్ రన్-2024'కార్యక్రమానికి సీఎం రేవంత్ చీఫ్ గెస్టుగా హాజరయ్యారుఅనంతరం బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహనా రన్లో గెలిచిన పలువురికి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. మహిళల ఆరోగ్యం బాగుంటేనే కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటుందన్నారు. తమ ప్రభుత్వం కూడా అదే నమ్ముతున్నదని చెప్పారు.ఉమెన్ హెల్త్ కేర్ను మెరుగుపరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వైద్య రంగ అభివృద్ధికి పెద్దపీఠ వేస్తున్నామన్నారు. మహిళల ఆరోగ్యం కోసం మరిన్ని ఆసుపత్రులు నిర్మిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం మనమంతా కలిసి కట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

## సిరిసిల్ల నేతన్న అద్భుతం బంగారు పట్టు చీర

ప్రజా గొంతుక డెస్క్



హైదరాబాద్కు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త తన కూతురు వివాహం అంగరంగ వైభవంగా చేయాలనుకుంటున్నారు. ఇందులో భాగంగా తన కూతురు కోసం బంగారు చీర కొనాలనుకున్నారు. ఏకంగా చేనేత ద్వారా చీర నేయిస్తున్నారు. ఇందు కోసం గత ఆరు నెలల క్రితం సిరిసిల్ల కు చెందిన నేత కళాకారుడు నల్ల విజయ్ కి ఆర్డర్ ఇచ్చారు సదరు వ్యాపారవేత్త.ఆరు నెలల నుంచి బంగారు, పట్టు జరి పోగులు తయారు చేస్తున్నారు నేత కార్మికుడు విజయ్. సుమారుగా నాలుగు నెలలకు పైగా సమయం పట్టింది. తర్వాత చీరకు జకాత్ డిజైన్ తయారు చేయడానికి నెల రోజుల సమయం పట్టింది. విజయ్ జాకట్ సాంచే పై తయారు చేయడానికి 15 రోజుల ఎంతో శ్రమపడి బంగారు పట్టు చీర తయారు చేశారు. చీర వెడల్పు 49 ఇంచులు పొడవు, 5.5 మీటర్లు, బరువు 9 వందల గ్రాములువ చీర ఖరీదు సుమారుగా 18 లక్షలు రూపాయలు అవుతుందని అంచనా. నమ్మకంతో బంగారు చీర నేయాడానికి ఆర్డర్ ఇచ్చిన వ్యాపారవేత్తకు, వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు విజయ్ కుమార్.దశాబ్దాల కిందటే అగ్గిపెట్టెలో పట్టుచీరలు నేసి ప్రపంచానికి చేనేత కళావైభవాన్ని చాటి చెప్పిన నల్ల పరందాములు కుమారుడే విజయ్ కుమార్. ఆయన 2012 నుంచి మగ్గాలపై వినూత్న ప్రయోగాలు చేస్తూ తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు.

# అనుముల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల

## ,కళాశాల లో గ్రంధాలయం మరియు వివిధ రకాల ఫర్నిచర్

ప్రారంభోత్సవం చేసిన ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:సెప్టెంబర్ 28: షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా





నల్లగొండ పట్టణం ఎస్ ఎల్ బిసి లోగల అనుముల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల లో ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ సారద్యం లో విద్యాధన్ ఫౌండేషన్ మరియు అచోరన్ కంపెనీ వారి సహకారం తోలి ఏర్పాటు చేసిన 3 లక్షల రూపాయల విలువ గల గ్రంధాలయం, బీరువా,పుస్తకాలు, టేబుల్స్,ఛైర్స్, స్పోర్ట్స్ కిట్స్, 20 ఉపాధ్యాయుల ఛైర్స్, 20 క్లాస్ రూమ్ ఛైర్స్, 20 క్లాసురూమ్ బోర్డ్స్, స్పీకర్స్, మెడికల్ కిట్స్ ఇలా వివిధ రకాల వస్తువులను అందజేయడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి నల్లగొండ పార్లమెంట్ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ముఖ్య అతిధి గా పాల్గొన్ని ప్రారంభోత్సవం చేసి పాఠశాల ని సందర్శించి, కార్యక్రమ నిర్వాహకులు కట్టెబోయిన అనిల్ కుమార్ ని మరియు విద్యాదన్ ఫౌండేషన్ సభ్యులని అభినందించి, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం తాను భవిష్యత్ కార్యాచరణ ప్రారంబించినామని, పాఠశాల విద్యార్థులు నేల పై కూర్చోవడం చూసి వారికి డెస్క్ బెంచెస్ త్వరలో అందజేస్తాం అని హామీ ఇచ్చినారు అదేవిధంగా విద్యార్థుల తో కలిసి భోజనం చేసి వారి యోగ క్షేమలు అడిగి తెలుసుకొన్నారు.ఈ కార్యక్రమంలో ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్, విద్యాధన్ ఫౌండేషన్ ఫౌండర్ మరియు సభ్యులు ఈదర లక్ష్మి ప్రసన్న, హరిత, రమేష్, శివ, పాఠశాల ప్రిన్సిపాల్ రవి సార్ మరియు ఉపాధ్యాయ బృందం, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజా రమేష్ యాదవ్, మన్నెం శ్రీను యాదవ్, తుమ్మరగోటి రమేష్, ఇసురాజ్ సైదులు యాదవ్, గుర్రంపోడ్ మండల యూత్ అధ్యక్షులు జగదీశ్ రెడ్డి,శేఖర్ గౌడ్, అనిల్,సంపత్, జూలకంటి జానారెడ్డి, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# లోక్అదాలత్ లో 3314 కేసులు పరిష్కారం...

అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జికమలాపురం కవిత..
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.



జోగులాంబగద్వాలజిల్లాఅలంపురంజూనియర్,సివిల్,జడ్జ్,కోర్టునం దుశనివారంనిర్వహించిన జాతీయ లోకదాలత్ లో3314కేసులుపరిష్కారంఅయ్యాయనిఅలంపూర్,కోర్టున్యాయమూర్తి,కమలాపురంకవితతెలిపారు.వివిధకేసులలోవిధించినజరిమానాలద్వార,ర ూ12,75,240రూపాయలు కక్షిదారులు చెల్లించడం జరిగిందనిజడ్జికమలాపురం కవిత తెలిపారు.లోకదలాత్,కార్యక్రమంలోఅలంపూర్,బార్,అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్,కుమార్,న్యాయవాదులుగవ్వలశ్రీనివాసులు,నాగరాజుయాదవ్,వెంకటేష్,మధు,నర్సింహా,రాజేశ్వరి,అలంపూర్ సి ఐ మరియు, కోర్ట్ పరిధిలోని అన్ని పోలిసు స్టేషన్ లకు సంబందించిన ఎస్ ఐ లు, కోర్ట్ కానిస్టేబుల్స్, (పీపీ)కార్తీక్,వివిధకేసులలో వచ్చినకక్షిదారులు తదితరులుపాల్గొన్నారు

# ఎమ్మెల్యే సహకారం తో సి సి రోడ్లకి శంకుస్థాపన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్: 29:షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం నందికొండ మున్సిపాలిటీ 6 వార్డులో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి సహకారంతో సీసీ రోడ్ల పనులను, 6 వార్డులో సీసీ రోడ్ల పనులను, మాజీ జిల్లా జడ్పీవైస్ చైర్మన్, కర్నాటి లింగారెడ్డి , నందికొండ మున్సిపాలిటీ చైర్మన్ తిరుమల కొండ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్, 5 వార్డ్ కౌన్సిలర్ హీర కార్ రమేష్ జి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగారెడ్డి, పగడాల నాగరాజు, కాంట్రాక్ట్ సీతారాం నాయక్, కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు, ఈ కార్యక్రమంలోమంద కిషోర్,చిత్రంశ్యాము,పిట్ట సైదులు, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు,మహిళలు తదితరులు పాల్గొన్నారు, ఆరో వార్డు టి సి, కాలనీ వాసవిలు మాట్లాడుతూ, కొన్ని సంవత్సరాల నుండి ఈ రోడ్డు కోసం ఎదురు చూశాము ఎంతోమంది అధికారుల దగ్గరికి తిరిగాము, ఎన్నో ఇబ్బందులు పడ్డాము, మా యొక్క బాధలు విన్న నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి వెంటనే సీసీ రోడ్లు మంజూరు, చేయించడం, చాలా సంతోషకరంగా ఉన్నది, ఆరో వార్డు టి సి కాలనీ ప్రజలు ఎమ్మెల్యేకి, చైర్మన్ కి,వైస్ చైర్మన్,కి, కమిషనర్ కౌన్సిలర్ ఇర్లరామకృష్ణ ఆర్ కే కి కృతజ్ఞతలు తెలిపారు

# నలమదా పురుషోత్తం రెడ్డి భౌతిక కాయానికి

నివాళులర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్
ప్రజా గుంతక సెప్టెంబరు 29 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



ఇరిగేషన్ శాఖ మరియు సివిల్ సప్లై శాఖ మంత్రి వర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి నలమాద పురుషోత్తం రెడ్డి మరణించిన విషయం తెలుసుకొని నేడు హైదరాబాద్ లో వారి స్వగృహంలో నలమాద పురుషోత్తం రెడ్డి భౌతిక కాయానికి నివాళు లర్పించి,వారి కుటుంబానికి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,వారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు ,ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనమార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన నాయిని జమున మాధవ రెడ్డి ని

# శాలువాతో సత్కరించిన నేనావత్ బాలు నాయక్

ప్రజా గొంతుక సెప్టెంబర్ 29 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన కొండమల్లేపల్లి వాస్తవ్యులు నాయిని జమున మాధవ రెడ్డి మరియు దొంతం అలివేలు సంజీవ రెడ్డి ని నేడు హైద్రాబాద్ లో తన నివాసం వద్ద ఘనంగా శాలువాతో సత్కరించి,అభినందించి,శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ జర్నలిస్టుల సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




తెలంగాణ జర్నలిస్ట్ మీడియా (టీ.జే.ఎం.యు) యూనియన్ కి అనుబంధ సంస్థ గా ఉన్న నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఇండియా ఆధ్వర్యములో మధ్యప్రదేశ్ రాష్ట్రం భూపాల్ లో నిన్న జరిగిన జర్నలిస్ట్ ల సమావేశానికి హాజరైన జాతీయ అధ్యక్షులు రాస్ బిహారీ,సెక్రటరీ జనరల్ ప్రతీప్,ప్రముఖులు,ముఖ్య నేతలుగా హాజరైనారు.ఈ కార్యక్రమానికి మధ్యప్రదేశ్ రాష్ట్రము లో వున్న జర్నలిస్టులు భారీగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేసారు

# జానీ మాస్టర్ తరహా లో మరో కేసు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





ఫోక్ సింగర్ పై అత్యాచార ఆరోపణలు స్టూడియోలో లైంగిక దాడికి పాల్పడ్డారని ఆరోపణలుసోషల్ మీడియా సెలబ్రిటీలపై లైంగిక దాడులకు సంబంధించిన కేసులు నమోదవుతుండడం సంచలనగా మారుతోంది. ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ పై అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్ అత్యాచారం కేసు పెట్టిన విషయం తెలిసిందే. ఇక యూట్యూబ్ ఫేమ్ హర్ష సాయిపై కూడా ఓ యువతి లైంగికంగా వేధించాడంటూ పోలీసులను ఆశ్రయించడంతో ఈ కేస్ కూడా వైరల్ అయింది. ఇక ఇప్పుడు అదే తరహాలో జగిత్యాల జిల్లాకు చెందిన ప్రముఖ ఫోక్ సాంగ్ రైటర్, సింగర్, జిల్లా సాంస్కృతిక సారథిలో ఉద్యోగిగా పని చేస్తున్న సుద్దాల మల్లిక్ తేజపై ఓ యువతి బలాత్కారం కేస్ పెట్టింది. యూట్యూబ్ చానల్లో ఫోక్ సింగర్ గా గుర్తింపు తెచ్చుకున్న సదరు యువతి తనను మల్లిక్ తేజ మోసం చేశాడని పోలీసులను ఆశ్రయించింది. తనను ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసి పలుసార్లు స్టూడియోలో అత్యాచారం చేశాడని ఆరోపించింది. తనకు సంబంధించిన యూట్యూబ్ ఛానల్ ఇంస్టాగ్రామ్ ఐడీలు పాస్వర్డ్ మార్చి పెళ్లిచేసుకోవాలని వేధింపులకు గురి చేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే వీరి ఇరువురు చాలా ఫోక్ సాంగ్స్ చేసి గుర్తింపు పొందడమే కాక గతంలో అనేక టీవీ షోలలో సైతం కలిసి పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి

## పార్థివ దేహానికి నివాళులు అర్పించిన నియోజకవర్గం నాయకులు

ప్రజా గొంతుక సెప్టెంబర్ 29 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



ఇవ్వాళ ఉదయం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి మరణించడం జరిగింది.స్వర్గీయ పురుషోత్తం రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి కుటుంబానికి మనస్థైర్యన్ని ప్రసాదించాలని భగవంతున్ని కోరుకుంటున్నాము .కార్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ జాలె నరసింహారెడ్డి , జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు జడ్పిటిసి సభ్యులు ఏవి రెడ్డి డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి పాల్గొనడం జరిగింది

## తొలి మలిదశ ఉద్యమకారుడుకి ఘన సన్మానం


వలిగొండ సెప్టెంబర్ 29 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామానికి చెందిన తొలితరం మలిదశ ఉద్యమంలో పనిచేసిన గంగాధరి సత్తయ్యను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తాజా మాజీ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా తాజా మాజీ.అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో . జోగు అంజయ్య గంధ మల్ల. మల్లమ్మ మారగోని శ్రీనివాస్ గౌడ్ మంటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## నసర్లపల్లి నుండి నెల్వలపల్లి మీదుగా నాంపల్లి మండల కేంద్రం వరకు 60 ఫీట్ పిడబ్ల్యుడి రోడ్ వేయడానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వినతి బి జె వై ఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొడ్డటి మధు యాదవ్

ప్రజా గొంతుక సెప్టెంబర్ 29 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



చింతపల్లి మండలం నెల్వలపల్లి గ్రామానికి ఒక ప్రైవేటు ప్రోగ్రామ్ కోసం వచ్చిన కేంద్ర హోం శాఖ మంత్రి శ్రీ బండి సంజయ్ నెల్వలపల్లి గ్రామ బీజేపీ నాయకుడు బి కే వై ఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొడ్డటి మధు మర్యాదపూర్వకంగా కలిసి, దాదాపు 16 సంవత్సరాల కింద వేసిన బి టి రోడ్ పాడైపోయి గుంతల మాయంగా మారడం వలన నెల్వలపల్లి, తిర్మలపురం, ఉప్పరపల్లి ఈ మూడు గ్రామల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నసర్లపల్లీ నుండి నెల్వలపల్లి గ్రామం మీదుగా నాంపల్లి వరకు 60 %టవవ్% లా %ూఔణ% రోడ్డు మంజూరు చేయాలనీ అదేవిధంగా నెల్వలపల్లి గ్రామంలో ఎంతో మంది సొంత ఇల్లు లేక ఇబ్బంది పడుతున్నారని, కిరాయి ఇళ్లలో లేదా ఒకటే ఇంట్లో 4 కుటుంబాలకు వుండే పరిస్థితి వున్న కారణంగా నిరుపేద ప్రజలకు ప్రధాన మంత్రి అవాస్ యోజన ద్వారా 30 ఇండ్లు ఇవ్వాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది... దానికి ఆయన తప్పకుండా ఈ సమస్యలపై సమీక్ష జరిపించి, వివరణ తీసుకొని అతి త్వరలో మీ 3 గ్రామల కల అయినటువంటి రొడ్డును పూర్తి చేసే బాధ్యత తీసుకుంటానని కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట ఇవ్వడం జరిగింది. దాంతో ఆ గ్రామస్తులు మరియు పెద్దలు, యువకులు హర్షం వ్యక్తం చేశారు. వారితో పాటు స్థానిక బూత్ అధ్యక్షులు తుళ్ళ రామకృష్ణ, బొంత నరేష్, నాయకులు కదారి మల్లయ్య, వీరమల్లి, సురేష్, సురేందర్, శివ, హిమనియల్, భరత్, మహేష్, వెంకట్ రెడ్డి, గిరి,రాము, దేవేందర్, గణేష్, వేణు, గణేష్, శ్రీను, జగన్ తదితరులు పాల్గొన్నారు..భవదియా గొడ్డటి మధు యాదవ్ జనతా యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్వలపల్లి గ్రామ శాఖ..

## భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులుగా సుక్క శ్రీకాంత్ నియామకం

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 29.ప్రజా గొంతుక ప్రతినిధి



బహుజన సమాజ్ పార్టీ.భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులుగా వలిగొండ మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సుక్క శ్రీకాంత్. ను. ఆదివారం బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాసాని మహేందర్ నియామ మించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ నాకు అప్పజెప్పిన బాధ్యతను నెరవేరుస్తానని బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేయడమే నా లక్ష్యమని నన్ను నియమించిన అధ్యక్షులు బహుజన సమాజ్ పార్టీ నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు

## జర్నలిస్టులకు ఇండ్లు,ఇండ్ల స్థలాలను కేటాయించాలి

కార్పొరేట్ ఆసుపత్రిలో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలి
టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలూరి శ్రీను



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- జిల్లాలోని అచ్చంపేట, కల్వకుర్తి,కొల్లాపూర్,నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలో వివిధ మండలాలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలను కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలూరి శ్రీను డిమాండ్ చేశారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐఎఫ్డబ్ల్యూజే) జాతీయ మహాసభలు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మధర పట్టణంలో జరుగుతున్న జాతీయ సమావేశాలలో పాల్గొని జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను జాతీయ అధ్యక్షులు త్రివిక్రమ్ రావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగావారు మాట్లాడారు. గత 20, 30.ఏళ్లుగా జర్నలిస్టు వృత్తిలో ఉంటూ జీవితాలను సమాజం కోసం అంకితం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు కానీ జర్నలిస్ట్ లకు సొంత ఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. కిరాయి ఇండ్లలో ఉంటూ అద్దె చెల్లించలేక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తామంటూ గత ప్రభుత్వం హామీ ఇచ్చింది. 10 ఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ జర్నలిస్టుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టుల జీవనస్థితిగతులను అర్థం చేసుకొని వెంటనే స్పందించి జర్నలిస్ట్ లకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలలో అనారోగ్యం బారిన పడి చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలకు మీడియా అకాడమీ నుంచి పది లక్షల ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ ఆసుపత్రిలో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి ,అచ్చంపేట ఎమ్మెల్యేలు నియోజకవర్గం కేంద్రంలో ఇళ్లస్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు స్పందించకపోతే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రాలలో రిలే దీక్షలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయకుమార్,జాతీయ కౌన్సిల్ సభ్యులు దుమార్ల భాస్కర్, సీనియర్ జర్నలిస్ట్ బాలకృష్ణ, లక్ష్మణ్ రాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతి నిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం

ప్రజా గొంతుక న్యూస్ హాలియా : ఖమ్మం జిల్లా కొత్త గూడెంలో అక్టోబర్ నేల 1.2. తేదీల్లో జరగబోయే అండర్ 17 విభాగం ఉమ్మడి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఫుట్బాల్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎన్నికైన హాలియా పట్టణానికి చెందిన విద్యార్థి చింతలచెరువు తేజు ఎంపికయ్యారు. ప్రస్తుతం తేజు చందూరు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కె.అర్జున్, కోచ్ లింగ్యా నాయక్ తెలిపారు.పాఠశాల సిబ్బంది తేజూ ను ఆనందించారు.

## ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ


### పరిగి డిపో మేనేజర్ కర్ణ శ్రీ



కుల్కచర్ల, (ప్రజా గొంతుక ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా టీజీఎస్ఆర్టిసి పరిగి డిపో మేనేజర్ కర్ణ శ్రీ ఆధ్వర్యంలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్తమ ఉద్యోగులకు కండక్టర్లకు డ్రైవర్లకు ప్రశంస పత్రము మరియు క్యాష్ అవార్డు అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్బిఐ సోమల, కంట్రోలర్ గణేష్,ఎంఎఫ్ ఆఫీస్ సూపర్డెంట్ నర్సింగ్ రావు,మరియు కండక్టర్లు,డ్రైవర్లు పాల్గొన్నారు.

## విద్యుత్,సరఫరాలోఅంతరాయం...

ఏడి ఈ సయ్యద్ చిన్న మక్బుల్ భాష.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.



అలంపూర్,సబ్,డివిజన్ విద్యుత్ శాఖ వారి పరిధిలో గల33/11 కె.విజల్లాపూర్సబ్-స్టేషన్,లోని11కె.వి,జల్లాపూర్ లైను క్రింద దెబ్బతిన్న విద్యుత్,స్తంభాలుమార్చుటమరియుఇంటర్మీడియట్,పోల్స్,వేసేపనులుజరుగుతున్నందున ఉదయం 09:30 నుండి 01.30 గంటల వరకు జల్లాపూర్, బోరవెల్లి, పల్లెపాడు, చండూర్ గ్రామాలకు విద్యుత్ సరఫరాలోఅంతరాయం ఉంటుందనీ, కావున విద్యుత్,వినియోగదారులందరూపైవిషయాన్ని గమనించి విద్యుత్ శాఖఅధికారులకుసహకరించగలరనీఆలంపూర్,విద్యుత్,శాఖఏడిఈ,సయ్యద్ చిన్నమఖ్బుల్ భాష,మానవపాడుమండల ఏఈసత్తార్ బాషా, పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

## అన్నే బోయిన వెంకన్న కుటుంబానికి ఆర్థిక సాయం

### ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చిన్న కోర్పోల్ గ్రామానికి చెందిన అన్నేబోయిన వెంకన్న గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ వరంగల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ గత వారం రోజుల క్రితం మరణించాడు భార్య సరోజన , కుమారుడు ప్రశాంత్ , కూతురు ఉన్నారు దశ దిశ కర్మ కు గ్రామంలోని కాంగ్రెస్ కార్యకర్తలు వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం తమ వంతు సహాయంగా అందించారుబొడ్డుపల్లి యాకయ్య, గంగపురి చంద్రమౌళి, ఆత్మకూరు శ్రీనివాస్, కునుసోత్ శ్రీనివాస్, జంపాల వెంకన్న, జంపాల నాగయ్య, , కాసాని అశోక్, ఎదర బోయిన కొమ్మలు, కుటుంబ సభ్యులకు అందజేశారు

## భగత్‌సింగ్ స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలి.

ఏఐఎస్ఎఫ్.ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు.
ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో




భగత్‌సింగ్ స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలని కోరారు ఏఐఎస్ఎఫ్.డివిజన్ కార్యదర్శి ఆకాష్ నాయక్.విప్లవవీరుడు భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలను ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల వసతి గృహంలో శనివారం ఏఐఎస్ఎఫ్.షాద్ నగర్ అధ్యక్షులు విజయ చారి,డివిజన్ కార్యదర్శి ఆకాష్ నాయక్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్.డివిజన్ కార్యదర్శి మాట్లాడుతూ,,భగత్‌సింగ్ చదువుతున్న రోజుల్లోనే జులియన్‌వాలాబాగ్ దుర్ఘటనతో చలించిపోయారని అన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం 23 సంవత్సరాలకే ప్రాణత్యాగం చేసి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని ఈ ప్రపంచానికి పరిచయం చేశారని అన్నారు.భగత్‌సింగ్ స్ఫూర్తితో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్.విద్యార్థులు ప్రకాష్,హర్షిత,నందిని,శ్రావణి,పద్మ,పూజ, తదితరులు పాల్గొన్నారు.


# క్రిస్టియన్ మైనారిటీ కమ్యూనిటీ హాల్ కొరకు

## నిర్ణయించబడిన స్థలం ప్రభుత్వం పట్టా ఇవ్వాలని ప్రార్ధించిన పాస్టర్లు

గొంతుక న్యూస్ ప్రతి నిధి నక్కల లింగారెడ్డి  అనుముల మండలం ( హాలియా మున్సిపాలిటీ )







ప్రజా గొంతుక న్యూస్ : హాలియా సమీపంలో ఉన్న,కొత్తపల్లి గ్రామం రైతు వేదిక ప్రక్కన ఉన్న ఖాళీ స్థలం. తూర్పు అలుగుల జంగారెడ్డి, పడమర నాగార్జున సాగర్ మెయిన్ రోడ్డు, దక్షిణం రైతు వేదిక, ఉత్తరం శ్రీ తిరుమల రైస్ మిల్లు,గల స్థలం క్రిస్టియన్ మైనార్టీ కమిటీ హాల్ నిర్మించుటకు క్రిస్టియన్ మైనార్టీ కమిటీ వారి స్వాధీనంలో కబ్జాలో ఉన్న స్థలంలో దైవ సేవకులు మరియు సంఘ పెద్దల త్వరగా క్రిస్టియన్ కమ్యూనిటీ హాలు కొరకు ప్రభుత్వం వారు పట్టా ఇవ్వాలని  నాగార్జునసాగర్ నియోజకవర్గం పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు నంద్యాల ఎలీషా రావు,ఆధ్వర్యంలో కమిటీలో ఉన్న సేవకులు మరియు సంఘ పెద్దల తో కలిసి ప్రార్థించడం జరిగింది. ఇట్టి స్థలం కమిటీ హాల్ నిమిత్తమై క్రిస్టియన్స్ ఫెలోషిప్ అధ్యక్షులు నంద్యాల ఎలీషా  రావు, కమిటీ ఉపాధ్యక్షులు అంబటి సీమోను, కోశాధికారి కందుల సామేలు, బొజ్జ రాజు  ఏసన్న,రాజ్ పాల్,మోషే,మనోహర్, మెల్కి రాజు, జాన్ మార్కు ఫిలిప్పు , ప్రభాకర్, సేవకులు మరియు,సంఘ పెద్దలు,అందరం కలిసి 2018 నుండి 2024 వరకు ప్రజా ప్రతి నిధులకు నియోజకవర్గ శాసనసభ్యులు, పార్లమెంట్ ఎంపీ ప్రభుత్వ అధికారులకు పట్టా ఇవ్వాలని అప్లికేషన్స్ ఇస్తూనే ఉన్నాం,ఆ స్థలమును ప్రభుత్వ అధికారులు క్రిస్టియన్ మైనారిటీ కమ్యూనిటీ హాల్ కొరకు పూర్తిగా కేటాయించి,ఇవ్వవలసిందిగా కమిటీ సభ్యులందరూ కోరుకుంటున్నాం.

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**



యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం లోని తెలంగాణ ఆదర్శ పాఠశాల లో 2013 నుండి 2024 వరకు పని చేసిన ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు బదిలీలో భాగంగా ఇతర స్కూలుకు వెళ్లిన సందర్భంగా వారికి పాఠశాల విద్యార్థులు మరియు సిబ్బంది ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఇందులో భాగంగా పిల్లలు మరియు ఉపాధ్యాయులు ఒకరికొకరు కన్నీటిపర్వం చెందారు.ఇందులో పాఠశాల ప్రిన్సిపల్ దీపా జోషి ఇతర ఉపాధ్యాయులు ఎం అనిత కే శ్వేత ఎం శ్రీలత టి అంబికా కె ప్రసన్న నీలా గుప్త లిల్లీ లారెన్స్ సంగీత జ్యోతి శ్వేత సుమా రాణి మాధవి కృష్ణయ్య విజయశ్రీ ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏ ప్రకాష్ వినోద్ నాగయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మొసలి కన్నీరు.. డబ్బులిచ్చి సీఎంకు  వ్యతిరేకంగా మాట్లాడిస్తున్నారు

**కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్**

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**



హైడ్రా, మూసీ విషయంలో ఎటువంటి అనుమానాలు, అభద్రత భావం పెట్టుకోవద్దని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ అన్నారు. చట్టబద్దంగా, ప్రణాళిక యుతంగా మూసీ, హైడ్రా పైన ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఆదివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.మూసీ నిర్వాసితులు ఆందోళన పడవద్దని నిర్వాసితులకు న్యాయం చేసిన తర్వాతే మూసీ ప్రక్షాళన చేస్తామన్నారు. నిర్వాసితులకు ఇండ్లతో పాటు ఉపాధి కల్పించే బాధ్యత ప్రభుత్వానిదని, ప్రభుత్వ పథకాల్లో మూసీ నిర్వాసితులకు ప్రయార్టీ ఇస్తామన్నారు. మూసీ, హైడ్రా విషయంలో అనుమానాలు ఉంటే అన్ని కలెక్టరేట్లలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేస్తామన్నారు. అవకాశవాద రాజకీయాల కోసం ప్రతిపక్షాలు చిన్న చిన్న అంశాలతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. నిర్వాసితులందరిని కడుపులో పెట్టుకొని చూస్తామన్నారు. రివర్ బెడ్ గుర్తించే నివాసాలకు కూడా భూసేకరణ చట్టం 2013 ప్రకారం పరిహారం చెల్లిస్తామన్నారు.బీఆర్ఎస్ మొసలి కన్నీరుమూసీ విషయంలో బీఆర్ఎస్ నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ విమర్శించారు. మల్లన్నసాగర్ భూ నిర్వాసితుల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందో అందరికీ తెలుసన్నారు. మల్లారెడ్డి అనే రైతు చితిపెట్టుకొని ఆహుతయ్యాడని గుర్తు చేశారు. 2013 భూనిర్వాసితుల చట్టాన్ని అమలు చేయకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త జీవో తీసుకువచ్చిందని. మల్లన్న సాగర్ భూనిర్వాసితులు విషయంలో హైకోర్టు అనేక సార్లు మొట్టికాయలు వేసిన సంగతి మరువద్దన్నారు. భూనిర్వాసితులపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ కు లేదని మండిపడ్డారు. ప్రజాస్వామ్యయుతంగా మా ప్రభుత్వం వ్యవహరిస్తుంటే గులాబీ నేతలు ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. డబ్బులిచ్చి ముఖ్యమంత్రి, ప్రభుత్వంపై వ్యతిరేకంగా మాట్లాడిస్తున్నారని అరాచక శక్తులను బీఆర్ఎస్ ప్రోత్సహిస్తోందని ఇది రాజకీయం కాదని హెచ్చరించారు. మల్లన్న సాగర్ నిర్వాసితులపైకి, రైతు సోదరులపైకి బుల్డోజర్ లు పంపించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. మా హస్తం ఎప్పుడూ పేదల పక్షానే ఉంటుందన్నారు. మల్లన్న సాగర్ నిర్వాసితుల కోసం మా దామోదర రాజనర్సింహ పోరాటం చేశారన్నారు. మీ పాలనలో రేవంత్ రెడ్డి, భట్టి, ఉత్తమ్ ను మల్లన్న సాగర్ వైపు రాన్వివలేదు. కానీప్రజా పాలనలో ప్రతిపక్షం ఎక్కడికైనా వెళ్లినా అనుమతులు ఇస్తున్నామన్నారు.హైడ్రా బాధితుల విషయంలో సీఎం ఆలోచనబిల్డర్ల చేతిలో మోసపోయిన పేదలు, మధ్యతరగతి వారి నివాసాల విషయంలో ప్రభుత్వం తొందరపడదని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ అన్నారు. ఎవరూ ఆందోళన పడవద్దని ఎవరికీ అన్యాయం జరగకూడదని ప్రభుత్వం నమ్ముతోందన్నారు. అడ్డగోలుగా అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు ఉంటాయని హెచ్చరించిన మంత్రి.. అపార్ట్ మెంట్ నిర్వాసితులకు ఏ రకంగా న్యాయం చేయాలన్నదానిపై ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నట్లు చెప్పారు. బిల్డర్ల చేతిలో మోసపోయిన వారి విషయంలో మానవీయ దృక్పథంతో వ్యవహరిస్తామన్నారు. మూసీ ప్రక్షాళన చేస్తామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా చెప్పి చేయకపోగా మా ప్రభుత్వం చేస్తుంటే బీఆర్ఎస్ అడ్డంకులు సృష్టిస్తోందన్నారు. హైడ్రా విషయంలో ఎవరైనా ఒక్కటేనని సీఎం రేవంత్ రెడ్డి సోదరుడికి కూడా నోటీసులు ఇచ్చిందన్నారు. ప్రపంచంలోనే బెస్ట్ సిటీ గా హైదరాబాద్ ను తీర్చిదిద్దేలా మూసీ ప్రక్షాళన ఉండబోతున్నదని అయన చెప్పారు. ఈస్ట్, వెస్ట్ కారిడార్ల నిర్మాణం, లింకు రోడ్ల ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. మూసీపై ఫ్లై ఓవర్లు నిర్మిస్తామని పీపీపీ మోడల్ లో నిర్మాణాలు ఉంటాయన్నారు. మూసీ మాస్టర్ ప్లాన్ బ్లూ ప్రింట్ తయారు చేశామని పాదర్శకంగా పనులుంటాయని వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి గుర్తింపు ఉన్న సంస్థలనే ఆహ్వానిస్తున్నామన్నారు.

## కుక్కల కోతుల నుండి కాపాడండి మహాప్రభు అని

# వేడుకుంటున్న గ్రామ ప్రజలు

**ఇండ్ల నుండి బయటకు రావడానికి జంకుతున్న జనం**

**ఏ వీధిన చూసిన దర్శనమిస్తున్న**

**కుక్కలు కోతులు పందులు**

**ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి :**





కుక్కల కోతుల నుండి రక్షించండి మహాప్రభు అని వేడుకుంటున్న గ్రామ ప్రజలు డిండి మండల కేంద్రంలో ఎక్కడ చూసినా కుక్కలు కోతులు పందులు దర్శనమిస్తున్నాయని గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు ఏ వార్డులో ఏ వీధిలో చూసిన గుంపులు గుంపులుగా కుక్కలు కోతులు కనబడడంతో బయటికి రావడానికి కూడా భయబ్రాంతులకు గురవుతున్నామని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ఏ వీధిన చూసిన కుక్కలు కోతులు ఉండడంతో స్కూలుకి వెళ్లే పిల్లలను కుక్కలు ఏమి చేస్తాయో అని తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు నిత్యవసర సరుకుల కోసం బయటకి వెళ్లి వచ్చే క్రమంలో ఏ వీధిన ఏ కుక్క ఏ కోతి ఉంటుందోనని భయబ్రాంతులకు గురవుతున్నామని వాపోతున్నారు.ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు పట్టించుకోని కుక్కల కోతులను అరికట్టాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# మత్స్యకారులను ఇబ్బందులకు గురి చేస్తున్న సొసైటీ చైర్మన్


**ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 29/09**



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పెద్దకోడపాక చలువాగు ప్రాజెక్టు చెరువులో 13 గ్రామాల మత్స్య కార్మికులు చాపలు పట్టుకుంటూ జీవనం సాగిస్తున్నారు చలివాగు ప్రాజెక్టు సొసైటీ చైర్మన్ చలి వాగు ప్రాజెక్టును కాంట్రాక్టర్కు ఇవ్వాలంటూ కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం కార్మికులు రోడ్డెక్కి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చలివాగు ప్రాజెక్టు చైర్మన్ గండి రాజమౌళి బాధ్యతలు చేపట్టిన అప్పటినుండి ప్రాజెక్టు చెరువును కాంట్రాక్టర్కు ఇవ్వాలంటూ నా యొక్క మాటలు వినకుంటే మీయొక్క సభ్యత్వాలు రద్దు చేస్తానంటూ మత్స్య కార్మికులను బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెల రోజులకు ఒకసారి పెద్ద మనుషుల సమావేశం అంటూ నూతన సభ్యత్వాలు ఇప్పిస్తామంటూ పెద్దమనుషులను పిలిపించుకొని ఒక్కరికి 500 రూపాయలు ఇచ్చుకుంటూ అగ్రిమెంట్ పై సంతకాలు తీసుకుంటున్నాడని అన్నారు.పెద్దమనుషులు సంతకాలు చేశారంటూ చాప పిల్లలు ఎవరు పట్టదు అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నారని అన్నారు. ఆదివారం రోజున పెద్దమనుషుల సమావేశం అంటూ పెద్దమనుషులకు నోటీసులు పంపి చాపలు పట్టని నాలుగు గ్రామాల పెద్ద మనుషులతో  కాంట్రాక్టర్కు ఇస్తామంటూ సంతకాలు తీసుకున్నారన్నారు. గత పది సంవత్సరాల క్రితమే కాంట్రాక్టర్ సిస్టమ అనేది రాద్దయిందని తెలిపారు. ఇప్పుడు చైర్మన్ కాంట్రాక్టర్ కి ఇవ్వాలంటూ  కార్మికులను ఇబ్బంది చేస్తున్నాడని కాంట్రాక్టర్ తీస్తే మా యొక్క కుటుంబాలు రోడ్డు పాలవుతాయని మాకు చావే  దిక్కవుతుందని  ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గారు స్పందించి మాకు చైర్మన్ యొక్క బెదిరింపుల నుండి మమ్మల్ని ఆదుకోవాలని వేడుకున్నారు.

# నేడు కాలభైరవ స్వామి దుకాణాల టెండర్ ప్రకటన

ప్రజాగొంతుక ప్రతినిధి.(కరుణాకర్ ).కామారెడ్డి /రామారెడ్డి. సెప్టెంబర్ 29.24.



రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసన్నపల్లి, రామారెడ్డి ఉభయ గ్రామాలలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా పిలువబడే శ్రీ కాలభైరవ స్వామి ఆలయ ప్రాంగణంలోని దుకాణాల సముదాయాలను 1) కిరాణం, టెంకాయలు, పూజా సామాగ్రి, కూల్ డ్రింక్స్, ఊసలేర్లు, 2) స్వామివారి ప్రసాదము, లడ్డు, పులిహోర, పైన తెలిపిన వాటిని ఈనెల 30 వ తారీకున ఉదయం 11 గంటలకు దేవస్థానము ప్రాంగణంలో బహిరంగ వేళలు వేయబడునని ఇట్టి వేలంలో పాల్గొనే వారు ఒక్కో దుకాణానికి 20వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవలసిందిగా కోరుతూ వేలం పాటలో దుకాణాలను పొందిన వారు రెండు సంవత్సరాల కాల పరిమితితో దేవస్థానం యొక్క షరతులతో టెండర్ వేయడం జరుగుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి ప్రకటన ద్వారా తెలిపారు.రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసన్నపల్లి, రామారెడ్డి ఉభయ గ్రామాలలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా పిలువబడే శ్రీ కాలభైరవ స్వామి ఆలయ ప్రాంగణంలోని దుకాణాల సముదాయాలను 1) కిరాణం, టెంకాయలు, పూజా సామాగ్రి, కూల్ డ్రింక్స్, ఊసలేర్లు, 2) స్వామివారి ప్రసాదము, లడ్డు, పులిహోర, పైన తెలిపిన వాటిని ఈనెల 30 వ తారీకున ఉదయం 11 గంటలకు దేవస్థానము ప్రాంగణంలో బహిరంగ వేళలు వేయబడునని ఇట్టి వేలంలో పాల్గొనే వారు ఒక్కో దుకాణానికి 20వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవలసిందిగా కోరుతూ వేలం పాటలో దుకాణాలను పొందిన వారు రెండు సంవత్సరాల కాల పరిమితితో దేవస్థానం యొక్క షరతులతో టెండర్ వేయడం జరుగుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి ప్రకటన ద్వారా తెలిపారు.

# శ్రీ ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ చైర్మన్ కిరణ్ మై జన్మదినం.

శ్రీఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ యాజమాన్య సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 29 :



శ్రీ ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ చైర్మన్ కిరణ్ మై మేడం జన్మదినం సందర్భంగా" పిన్ "ఆశ్రమ పాఠశాలలో వినికిడి లోపం గల బాలబాలికల ,అనాధ పిల్లల మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ యాజమాన్య సభ్యులు జరిపించారు. అనంతరం ఆశ్రమ పాఠశాల లో శ్రీ ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ యాజమాన్య చైర్మన్ కిరణ్ మై మేడం మరియు రాకేశ్ సార్ స్వయంగా అన్నదానం వడ్డించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు, మేఘన, మరియు ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ యాజమాన్య సభ్యులు తదితరులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ యాజమాన్ సభ్యులు మాట్లాడుతూ ఆ భగవంతుని దయ వల్ల ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ యాజమాన్య చైర్మన్ కిరణ్ మై మేడం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ యాజమాన్య సభ్యులు అన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 29:



మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని దొంతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు 1991- 92 సంవత్సరానికి సంబంధించిన విద్యార్థి విద్యార్థినులు తూప్రాన్ పట్టణంలోని ఎస్ఎన్ ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించిన విద్యార్థులు, ఆత్మీయ సమ్మేళనానికి పూర్వ ఉపాధ్యాయులైనటువంటి ఉపాధ్యాయులను, పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆచార్య దేవోభవ, గురుదేవోభవ, అంటూ ఉపాధ్యాయులను విద్యార్థిని విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. పూర్వ విద్యార్థులందరూ ఒకచోట కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని, ఒకటి కష్టసుఖాలను ఒకరు, తెలుపుకుంటూ ఆహ్లాదకరంగా, గురువుల మధ్య పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.

# రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి పితృవియోగం.

హాజరైన ఎల్లారెడ్డి శాసనసభ్యులు. మదన్ మోహన్ రావు
ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి./ఎల్లారెడ్డి. (కరుణాకర్ ).



తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల,సివిల్ సప్లై శాఖ మంత్రివర్యులు. ఉత్తమ్ కుమార్ రెడ్డి. తండ్రి పురుషోత్తం రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ పురుషోత్తం రెడ్డి కి మృతదేహానికి పులమాల వేసి నివాళులర్పించారు.

# రామకృష్ణ మఠం ఆధ్వర్యంలో రత్నాపూర్ లో పలు సేవా కార్యక్రమాలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 29:



మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని రత్నాపూర్ గ్రామంలో రామకృష్ణ మఠం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు డాక్టర్ సుస్మిత మరియు డాక్టర్ జయమ్మ వైద్య సేవలు వివిధ రకాల రోగాలకు వైద్య సేవలు అందజేశారు. సుమారుగా 160 మందికి మందులు అందజేశామని అన్నారు. అనంతరం రత్నాపూర్ గ్రామ విద్యార్థులకు మరియు యువకులకు విద్య యొక్క ప్రాముఖ్యత, వ్యక్తిత్వ విలువల గురించి భవిష్యత్తులో తీసుకోవలసిన విషయాలు బోధించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మఠం సభ్యులు మరియు రత్నాపూర్ గ్రామస్తులు యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న బతుకమ్మల నిమజ్జనం కు ఏర్పాట్లు.

శివంపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి రమాదేవి ఆధ్వర్యంలో,
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 29 :



మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని కోదండరామస్వామి దేవాలయం వద్ద నేటి నుంచి జరిగే చిన్న బతుకమ్మల నిమజ్జన కార్యక్రమానికి జెసిబి తో కోనేరులోని పిచ్చి మొక్కలతో పాటు చెత్తను తొలగించి, గ్రామ మహిళలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చిన్న బతుకమ్మ నిమజ్జనానికి ముందస్తు చర్యలు శివంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివంపేట గ్రామపంచాయతీ మహిళా మణులు గ్రామ ప్రజలుసంతోషం వ్యక్తం చేయడంతో పాటు, పంచాయతీ కార్యదర్శి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# ఆదివాసి ఎరుకల కుటుంబాలకు "ప్రభుత్వ భూమి కేటాయించాలి"

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని కలిసిన
తెలంగాణ ఆదివాసి ఎరుకల రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు వరంగల్ జిల్లా అధ్యక్షుడు
కేతిరి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి ఓని సదానందం
వరంగల్, సెప్టెంబర్ 29 (ప్రజా గొంతుక):



తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు వరంగల్ జిల్లా అధ్యక్షుడు కేతిరి రాజశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓని సదానందం తో ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ నాయకులు సభ్యులు ఆదివారం నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యుడు దొంతి మాధవ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు లోకని రాజు మాట్లాడుతూ.. నర్సంపేట నియోజకవర్గంలో చాలా కుటుంబాలు ఉపాధి అవకాశాలు లేక మరియు పందులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ఎటువంటి ప్రభుత్వ సహాయ సహకారం అందక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇతర గిరిజనులకు ఉన్నట్టుగా వ్యవసాయ భూముల గాని మరియు ఉద్యోగాలలో రాజకీయాలలో సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెంద లేక పోతున్నామని గుర్తు చేశారు. నర్సంపేట నియోజకవర్గంలో ఆదివాసి ఎరుకల కుటుంబాలు ఉపాధి అవకాశాలు లేక అత్యధిక ఎరుకల కుటుంబాలు హైదరాబాద్ కు వలసపోయి ఆకుకూరలు అమ్ముకుంటూ.. కూలినాలి చేసుకుంటూ.. జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. గత ప్రభుత్వంలో కులవృత్తి అయిన పందులను పెంచుకోకుండా మున్సిపాలిటీ సిబ్బందితో పందులను ఇతర రాష్ట్రాలకు పట్టించి అమ్ముకున్న పరిస్థితి గత ప్రభుత్వము చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా గుర్తించి పందులపై ఆధారపడి జీవించే ఆదివాసి ఎరుకల కుటుంబాలకు ప్రభుత్వ భూములు కేటాయించాలని కోరడం జరిగింది. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కలెక్టర్ తో మాట్లాడి నర్సంపేట నియోజకవర్గం లో పందులపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసి ఎరుకల కుటుంబాలకు ఒక్కొక్క మండలానికి రెండు నుంచి ఐదు ఎకారాల ప్రభుత్వ భూమిని కేటాయించి ఊరికి దూరంగా శాస్త్రీయ పద్ధతిలో పందులను పెంచుకోవడానికి కలెక్టర్ తో మాట్లాడి భూములు మరియు లోన్లు ఇప్పిచ్చే విధంగా ఆదివాసి ఎరుకల కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి హామీ ఇచ్చినందుకు తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ తరపున ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరియు వరంగల్ జిల్లా ఇన్చార్జి రాయపురం రాజు, జిల్లా గౌరవ అధ్యక్షుడు పల్లకొండ ప్రభాకర్, సంగె%శీ% మండల అధ్యక్షుడు పల్లకొండ బిక్షపతి, సొసైటీ అధ్యక్షుడు రాయపురం సాంబశివ, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు లోకిని సమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మానుపాటి రమేష్, జిల్లా అధ్యక్షుడు పులిచేరు చిన్న సారయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు భూనాద్రి రంజిత్, ఉపాధ్యక్షుడు పోలిచేరి చంద్రయ్య, హసన్ పర్తి మండల అధ్యక్షుడు మానుపాటి సురేందర్, మండల ప్రధాన కార్యదర్శి మానుపాటి విజేందర్, ఉపాధ్యక్షుడు మేరగుత్తి రఘు తదితరులు పాల్గొన్నారు

# సాయన్న దశదిన కార్యక్రమానికి హాజరైన

చేకూరి గణేష్ మాదిగ
ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 28:షేక్ షాకీర్:నల్లగొండ జిల్లా



నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామానికి చెందిన మాదిగ పెద్ద మెతరి మాచర్ల సాయిలు దశదిన కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ హాజరై చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించి. ఆనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల రాకేష్ ,కుర్రు సునీల్, ఏర్పుల రాజేష్ ,చింతకింది అజయ్, కుర్రు రాజు ,కుటుంబ సభ్యులు మాచర్ల యాదగిరి, మాచర్ల నరేష్ ,మాచర్ల రాములు ,మాచర్ల ఈదయ ,మహంకాళి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీల మధును

## కలిసిన బండారి గంగాధర్.

**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 29:**



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అనునిత్యం ప్రజలలో ఉండే నాయకుడు ప్రజల క్షేమమే తన ధ్యేయంగా భావించే నాయకుడు మెదక్ జిల్లా కంటెస్టెడ్ క్యాండెట్ నీలం మధు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించిన ప్రముఖ సంఘ సేవకులు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బీసీ నాయకులు బండారి గంగాధర్. ఈ కార్యక్రమంలో సూరారం స్వామి,బిజిఆర్ అధ్యక్షుడు కుమ్మరి నాగరాజు,సీనియర్ నాయకులు గొల్లపల్లి నరసన్న, పెంటమ్మరాజు సంతోష్, బండారి సాయి కిరణ్,గుర్రాల భూపాల్, పిల్లి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ పోరాట వీరుడు

## “దొడ్డి కొమరయ్య చరిత్రతో సినిమా”

దర్శకుడు సేనాపతి అన్ని కుల సంఘాల కలయికతో సినిమా నిర్మాణం
సినిమా నిర్మాణ హనుమకొండ జిల్లా చైర్పర్సన్ సాగంటి మంజుల సెల్ నం 8143643337
వరంగల్, సెప్టెంబర్ 29 (ప్రజా గొంతుక):





తెలంగాణ ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం అమరుడైన దొడ్డి కొమురయ్య జీవిత చరిత్ర ఆధారంగా దొడ్డి కొమురయ్య సినిమాను నిర్మిస్తున్నామని, ఆయన పోరాట ప్రతిభను ప్రపంచానికి తెలిసేలా.. సినిమా తీయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సినిమా దర్శకుడు సేనాపతి తెలిపారు. ఆదివారం హన్మకొండలోని డాక్టర్ జగదీష్ బాబు హాస్పిటల్ లో హనుమకొండ జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం సినిమాలో నటించేందుకు గాను నటీనటులను, డ్యాన్సర్లను, గాయకులను ఎంపిక చేసే ప్రక్రియను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు సేనాపతి మాట్లాడుతూ.. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం అంటూ.. తెలంగాణ ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం తన ప్రాణాన్ని అర్పించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య చిత్రాన్ని అన్ని కుల సంఘాల సహకారంతో నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. ప్రతీ జిల్లా నుండి 30మంది సహ నిర్మాతలకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. నిర్మాణంలో భాగంగా దొడ్డి కొముర‌య్య సినిమా నిర్మాణం హనుమకొండ జిల్లా కమిటీ సహ నిర్మాతల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య చరిత్రను సమాజానికి తెలియజేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటి జిల్లా చైర్పర్సన్ గా సాగంటి మంజులను దర్శకుడు సేనాపతి నియమించారు. అనంతరం సాగంటి మంజుల మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని కుల సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశామని, అన్ని కులాల సహజతత్వాన్ని చిత్రంలో ప్రదర్శించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కో చైర్మన్ ధరావత్ రామచంద్ర నాయక్ మాట్లాడుతూ.. అన్ని కులాలు, మతాలను ఏకతాటిపైకి తెచ్చి దొడ్డి కొమరయ్య సినిమా తీయడమనేది ఒక చరిత్ర అన్నారు. ఈ సందర్భంగా సినిమా నిర్మాణానికి గాను సహ నిర్మాతలుగా మండలోజు కృష్ణమూర్తి, కురిమిళ్ళ శ్రీదేవి, సాయిబాబా చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రంగు రఘుపతి నేత, కో-కన్వీనర్ రావుల సురేష్, శ్రీమన్నారాయణ, రహి మున్నిసా బేగం, వరంగల్ జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్ టిఎన్ స్వామి, జిల్లా కన్వీనర్ కె సదానందం, డాక్టర్ ఎం బ్రహ్మయ్య, కో-కన్వీనర్ వి వెంకటస్వామి, శ్రీ లక్ష్మీ చౌదరి, సునీల్ గుండాల, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం దొడ్డి కొముర‌య్య సినిమాలో నటించేందుకు గాను నటీ నటులను ఎంపిక చేశారు.

# కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలి సీపీఎం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 28:షేక్ షాకీర్:నల్లగొండ జిల్లా



నల్లగొండ పట్టణంలో కుక్కల బెడద రోజురోజుకు తీవ్రమవుతుంది. ఈరోజు మున్సిపల్ కార్యాలయం సందులో కుక్కల గుంపు. నల్గొండ పట్టణంలో ఎక్కడ చూసినా ఇలాంటి కుక్కల గుంపులు ఉంటున్నాయి మున్సిపల్ పాలకవర్గం కుక్కల నివారణ చర్యలు చేపట్టాలి

దండెంపల్లి సత్తయ్య సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరుతున్నారు

# గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 29/09



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ఎక్సైజ్ పోలీసులు రూట్ వాచ్ నిర్వహిస్తుండగా గుడుంబా రవాణా చేస్తున్న పత్తిపాక గ్రామానికి చెందిన బాబు శివ తిరుపతి (35)అనే వ్యక్తి వద్ద 30 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్లు ఎస్సై జ్యోతి తెలిపారు రూట్ వాచ్ లో కానిస్టేబుల్స్ అఖిల్, దిలీప్ పాల్గొన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన బుర్రి రామాంజనేయులు

**ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 29/09**



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన బుర్రి రామాంజనేయులు గద్వాల జిల్లా ఏకశిలా ఇంటర్నేషనల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ గా చేస్తున్నారు ఈ సందర్భంగా ట్రస్మా నుండి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా రామాంజనేయులు ఎన్నికైన సందర్భంగా గద్వాల గద్వాల నియోజకవర్గం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రామాంజనేయులుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందజేశారు కార్యక్రమంలో ఏకశిలా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి, డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని అభినందనలు తెలిపారు.

# చదువు చెప్పిన పంతుల్ల కు

## శాలువాలతో ఘన సన్మానం

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2005-06బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు కొయ్యలగూడెం పరిధిలోని బాలాజీ గార్డెన్స్ లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆనాడు తాము చదువుకున్న రోజులను, తరగతి గదిలో తాము చేసిన అల్లరి గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఎవరెవరు ఎక్కడెక్కడ ఉంటున్నారు, ఏయే పనులు చేస్తున్నారని ఒకరినొకరు అడిగి క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. ఆనాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ఉపాధ్యాయులు హనుమంతరావు, నాగయ్యలతో పాటు స్వీపర్ ఏట్టమ్మలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు తాము చదువుకున్న పాఠశాలను పూర్వ విద్యార్థులంతా సందర్శించారు. ఆనాడు తాము చదువుకున్న తరగతి గదిలో కూర్చొని, ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కొండల్, మురళి, చంద్రశేఖర్ రెడ్డి, నర్సింహ్మా, హంస, శ్రీకల, నిర్మల, సంధ్య, స్నేహితులందరూ పాల్గొన్నారు.

# దేవరకొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్గా సర్వయ్య యాదవ్..

**ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ..**



దేవరకొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్గా గుర్రంపోడుకు చెందిన తగుళ్ల సర్వయ్య యాదవ్ నియమితులయ్యారు ఈ మేరకు వ్యవసాయ సహకార ప్రభుత్వ కార్యదర్శి రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు మొత్తం 18 మంది కమిటీ సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు గుర్రంపోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కొనసాగుతున్న తగుళ్ల సర్వయ్య యాదవ్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి పదవి లభించింది సర్వయ్య నియమకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు

# జానారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తగుళ్ల సర్వయ్య యాదవ్.

**ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు**



దేవరకొండ వ్యవసాయం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియామకమైన సందర్భంగా గుర్రంపోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య యాదవ్ ఆదివారం నాగార్జునసాగర్ లోని మాజీ మంత్రి జానారెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి తన నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా జానారెడ్డి తగుళ్ల సర్వయ్య యాదవ్ ను శాలువాతో సన్మానించారు.అనంతరం సర్వయ్య యాదవ్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించినందుకు మాజీ మంత్రి జానారెడ్డికి,ఎంపీ రఘువీర్ రెడ్డికి, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు జాల చిన్న సత్తయ్య యాదవ్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేడి వెంకన్న, కూరాకుల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలి: ములుగు జిల్లా ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలి.
ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్. ములుగు సెప్టెంబర్ 29:
,




ములుగు జిల్లా కేంద్రంలోని, రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో బండి నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఏఐటియుసి ములుగు జిల్లా సమితి సమావేశంలో, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ గ మాట్లాడుతూ, కేంద్రంలో పనిచేస్తున్న ప్రభుత్వం కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా పనిచేస్తూ,, అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న కార్మికులకు అనుకూలమైన 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4, కోడ్స్ గా చట్టాలను కుదించడం జరిగినది అన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం వెంటనే వాటిని ఉపసంహరించు కోవాలని. యదావిధిగా 44 చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు, కనీస వేతనాలు రూ 26000/-లుగా, చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు, ప్రజాప్రతినిధులకు వారికి ఇష్టం వచ్చినట్లుగా వేతనాలు పెంచుకోవడం, జీవితాంతం పెన్షన్ పొందే అవకాశం ఉంటుంది, కానీ జీవితాంతం పనిచేసే కార్మికులకైనా, ఉద్యోగులకైనా పెన్షన్ పొందే అవకాశం మాత్రం లేకపోవడం చాలా అన్యాయం అన్నారు, అందుకే పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు, ఇంకా స్కీం వర్కర్స్ అయిన, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ కు, అంగన్వాడీ టీచర్స్, ఆయాలకు,ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు లేవు, ఉద్యోగ భద్రత కూడా లేదు అన్నారు, ఇక జిల్లా , మరియు వైద్య విధాన పరిషత్ లో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ విభాగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు,అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ,భవన నిర్మాణ, ట్రాక్టర్ డ్రైవర్స్, అందరికీ సమగ్ర సంక్షేమ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు,సంఘటిత రంగంలో పనిచేస్తున్న సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులు, మార్కెట్ హమాలీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు, ప్రతీ ఒక్కరికీ ఈఎస్ఐ,, పిఎఫ్ పెన్షన్ పొందే అవకాశం కల్పించాలని కోరారు, టెస్టుల పేరుతోని భవణ నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులను దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వాలు ఇంకా అనేక సమస్యల్ని పరిష్క రించడానికి జిల్లాలోని ప్రతీ రంగం లో పనిచేస్తున్న ప్రతీ ఒక్కరూ సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో పాల్గొన్నవారు ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు బండి నర్సయ్య, సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, జక్కుల అయిలయ్య, మాతంగి శ్యాంసుందర్, వడి సారయ్య,కొక్కుల రాజేందర్, సామల రమ, జనగాం శోభ,తోట సంపత్,గుర్రం రమేష్, శ్రీనివాస్,కొక్కుల గోపి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ చీమ శ్రీనివాస్ చేతుల మీదుగా సన్మానం

**వలిగొండ.సెప్టెంబర్ 29 ప్రజా గొంతుక ప్రతినిధి**



తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం లో వలిగొండ మహిళా విభాగం మండల.

అధ్యక్షురాలుగా సమర్థవంతంగా పనిచేసినందుకు గాను ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ సూచన మే రకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ. శ్రీనివాస్ యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా గంధ మల్లమ్మకు.నియామకం కావడం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ గంధ మల్ల. మల్లమ్మకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది

# ఎమ్మెల్సీ జనాబ్ అమీర్ అలీ ఖాన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన రాయల

**ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం జిల్లా**



నూతనంగా ఎమ్మెల్సీ గా భాధ్యతలు స్వీకరించి మొట్ట మొదటి సారిగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి విచ్చేసిన జనాబ్ అమీర్ అలీఖాన్ ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు..

# ధరణి ఆపరేటర్ వినతి పత్రం అందజేత

సకాలంలో జీతాలు అందజేయాలి
ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



దోమ డిప్యూటీ తాసిల్దార్ నర్సింలుకు దోమ ధరణి ఆపరేటర్ మహమ్మద్ కాజా ఏడు నెలల నుండి జీతాలు రావడంలేదని డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఏజెన్సీల ద్వారా వచ్చే జీతాలు ధరణి ఆపరేటర్లకు సక్రమంగా అందడం లేదని థర్డ్ పార్టీ ఏజెన్సీలు ఉన్నందున ధరణి ఆపరేటర్లు నష్టపోతున్నాం కావున దయచేసి ఆపరేటర్లకు డైరెక్ట్ గా గవర్నమెంట్ నుండి ఆపరేటర్ ఖాతాలోకి వచ్చే విధంగా చూడాలని వినతి పత్రం అందజేశారు. ఒక మాటతో డిప్యూటీ తాసిల్దార్ పైన ఉన్న ఉన్నత అధికారులకు పంపించే విధంగా చూస్తానని తెలియజేశారు.

# జర్నలిస్టు కోటాలో రామప్ప చైర్మన్ పదవీ భర్తీ చేయాలి::

## రామప్ప పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఆకిరెడ్డి రామ్మోహన్ రావు

**ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.**



ములుగు సెప్టెంబర్29: ప్రపంచ వారసత్వ సంపద, యునెస్కో గుర్తింపు పొందిన కాకతీయుల కట్టడం రామప్ప దేవాలయ కమిటీ చైర్మన్ పదవినీ జర్నలిస్ట్ కోటాలో భర్తీ చేయాలని, రామప్ప పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఆకిరెడ్డి రామ్మోహన్ రావు ప్రభుత్వాన్ని, మంత్రి సీతక్క ను కోరారు. ఈ మేరకు రామ్మోహన్ రావు ఆదివారం మీడియాకి ఒక ప్రకటనలో విడుదల చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం శ్రమించే జర్నలిస్ట్ లకి అవకాశం ఉన్నచోట నామినేట్ పదవులు కేటాయించి, వారి స్థాయిని మరింత పెంచాలని అన్నారు. వెంకటాపూర్ మండలం, పాలంపేట గ్రామం లో గల రామప్ప పై ఎన్నో విధాలుగా వార్తలు రాసి దేవాలయం అభివృద్ధికి కృషి చేసిన వెంకటాపూర్ జర్నలిస్టుల సేవలు మరువలేనివని కొనియాడారు. అలాంటి జర్నలిస్టులకు తగిన గుర్తింపు దక్కాలంటే రామప్ప ఆలయ కమిటీ చైర్మన్ పదవీ ని జర్నలిస్ట్ కోటాలో భర్తీ చేయాలని కోరారు. ఒక జర్నలిస్ట్ కి ఆలయ చైర్మన్ పదవీ ఇవ్వటం మూలంగా రామప్ప అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని అన్నారు. గతంలో రామప్ప పరిసరాల్లో దేవాదుల సొరంగా మార్గం పనులు చేపట్టిన క్రమంలో స్థానిక జర్నలిస్ట్ లు వార్తల రూపం లో రామప్ప రక్షణ కై కదం తొక్కరాని తెలిపారు. జర్నలిస్ట్ లు రాసిన వార్తల మూలంగానే ఆనాడు కవులు, కళాకారులు, శిల్ప ప్రేమికులు, ప్రజలు స్పందించి, ఉద్యమం చేయడం జరిగిందని గుర్తు చేశారు. అలా ఎన్నో విధాలుగా రామప్ప రక్షణ కు, అభివృద్ధికి స్థానిక జర్నలిస్ట్ లు నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ములుగు జిల్లా ఉద్యమం సమయంలో సైతం వెంకటాపూర్ జర్నలిస్ట్ ల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. బ్రాహ్మణపల్లి నుండి, ములుగు వరకు సుమారు 80 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన ఘనత సైతం వెంకటాపూర్ జర్నలిస్ట్ లకే దక్కుతుందని అన్నారు. కావున, జర్నలిస్ట్ కోటాలో రామప్ప ఆలయ కమిటీ చైర్మన్ పదవీ ని భర్తీ చేయాలని మంత్రి సీతక్క ను కోరుతున్నారు.

# తహసీల్దార్లకు అండగా ఉంటా మంత్రి పొంగులేటి

# రెవిన్యూ ఉద్యోగుల సమావేశం లో హామీ



మంచిగా పనిచెయ్యండి.కొందరు తహసీల్దార్ లపై కేసులు ఉన్నాయి. వెంటనే డీజీపీ కి ఫోన్ చేసి కలెక్టర్ కు తెలియకుండా ఏ కేసు నమోదు కావద్దు అని చెప్పారు మంత్రిగా కాకుండా మీ శిన్నన్న గా అండగా ఉంటా ప్రజలకు సమస్య లు తీర్చండి మీరు పని చేస్తేనే ప్రభుత్వం కు పేరు వస్తుంది.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. సెప్టెంబర్. 29.24

కేసీఆర్ ఆది నుంచి రెవెన్యూ ఉద్యోగులను చిన్నచూపు చూశాడు. వారిని పలుచన చేస్తూ పలుమార్లు మాట్లాడాడు. వారిపై నిందారోపణలు కూడా చేశాడు. తహసీల్దార్లంటేనే జనాలను పీల్చుకుతినే జలగలు అనే విధంగా మాజీ సీఎం కేసీఆర్ తీరు ఉండేది. వారిని అదే విధంగా సంబోధించేవాడు బహిరంగంగానే. కానీ ఈ సర్కార్ ఇందుకు భిన్నంగా వెళుతోంది. సర్కార్ ఏర్పడిన తొమ్మిది పది నెలలకే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అందరు తహసీల్దార్లతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఆదివారం ఆయన దాదాపు నాలుగ్గంటల పాటు వారితో సుధీర్ఘంగా చర్చించారు. కలిసి లంచ్ చేశారు.ఓపిగ్గా వారు చెప్పిన సమస్యలన్నీ విన్నారు. రాసుకున్నారు. ప్రతీ సమస్యను పరిస్కరిస్తానని అభయమిచ్చాడు. అంతకు మించి ఆయన మాట్లాడిన మాటలు వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. తాను మంత్రిగానే కాదు.. మీ శీనన్నగా అండగా ఉండి అన్ని సమస్యలు పరిష్కరిస్తానని మాటిచ్చిన ఆయన.. మీరు మంచిగా పనిచేస్తేనే మాకు మంచి పేరొస్తుంది.. అని మాట్లాడిన తీరు రెవెన్యూ ఉద్యోగులను కదిలించింది. గత ప్రభుత్వం తమను చిన్నచూపు చూస్తే ఈ సర్కార్ తమ బాధ్యత ఎంతటి గొప్పదో గుర్తించిందని ఆత్మగౌరవంగా ఫీలయ్యారు. రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తామనే ధీమాను కనబరిచారు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు పూర్వవైభవం తెచ్చేలా చేస్తానని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించడం వారిలో వెయ్యేనుగల బలాన్ని నింపింది.తహసీల్దార్లపై కొన్ని చోట్ల కేసులు నమోదయిన విషయం తెలపగానే ఆయన వెంటనే స్పందించారు. వెంటనే డీజీపీకి ఫోన్ చేసి చెప్పారు. కలెక్టర్ పర్మిషన్ లేనిదే ఏ తహసీల్దార్‌పైనా కేసు పెట్టొద్దని అక్కడికకతహసీల్దార్లపై కొన్ని చోట్ల కేసులు నమోదయిన విషయం తెలపగానే ఆయన వెంటనే స్పందించారు. వెంటనే డీజీపీకి ఫోన్ చేసి చెప్పారు. కలెక్టర్ పర్మిషన్ లేనిదే ఏ తహసీల్దార్‌పైనా కేసు పెట్టొద్దని అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే అది రెవెన్యూ ఉ ద్యోగులతోనేనని ఈ ప్రజా పాలనలో మీదే కీలకపాత్ర అని ఆయన పలుమార్లు ఉద్యోగుల బాధ్యతలను గుర్తు చేస్తూ మాట్లాడుతూ వారికి కర్తవ్యబోధ చేశారు మంత్రి.ఎన్నికల వేళ బదిలీ చేసిన తహసీల్దార్లను వెంటనే పాత చోటకి బదిలీ చేయాలని, వీఆర్‌ఐలను సొంత జిల్లాలకు పంపాలని, కొత్త మండలాల్లో కొత్త ఎమ్మార్వో ఆఫీసు బిల్డింగులు కట్టాలని, ఆఫీసు మెయింటెన్స్ బడ్జెట్ రిలీజ్ చేయాలి, వెహికిల్ హైర్ చార్జెస్ ఇవ్వాలని, కంప్యూటర్ ఆపరేటర్లను రెగ్యులర్ చేయాలని%ౌ%.ఇలా అన్నింటినీ సావధానంగా విని, రాసుకున్న పొంగులేటి అవన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ, మండల స్థాయిలో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న రెవెన్యూ ఉద్యోగులు మరింత కష్టపడి పనిచేసి సర్కార్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆయన పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వంగా రవీందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గౌతం కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ రాజ్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ నిరంజన్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు రమణ్‌రెడ్డి, ప్రశాంత్, శ్రీనివాసరావు, వేణు.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా చలసాని రాజీవ్ అన్న జన్మదిన వేడుకలు

**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**



జిల్లా కేంద్రంలోని 35 వ వార్డు ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద వల్లపు దాస్ అనిల్ ఆధ్వర్యంలో చలసాని ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఎన్నారై చలసాని రాజీవ్ అన్న జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి, టపాకాయలు కాల్చి, ఘనంగా నిర్వహించారు. ఆలేటి ఆటం మానసిక వికలాంగుల కేంద్రం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ అన్న కు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతలచర్ల రాజీవ్, వల్లపు దాస్ అభిషేక్, మీసాల జాన్సన్, విష్ణు, మధు, లాకేష్, చందు, ప్రణవ్, ఉజ్వల్, జితేంద్ర, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే టీఎస్ యుటిఎఫ్

**ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి విద్యారంగ సమస్యలపై నిక్కచ్చిగా పోరాడే సంఘం టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**







తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఐదవ జిల్లా మహాసభల మొదటి రోజు లో భాగంగా జిల్లా కార్యదర్శి సిహెచ్, వీరారెడ్డి అధ్యక్షతన విద్యా సదస్సు జరిగింది ఈ విద్యా సదస్సుకు ముఖ్య అతిథులుగా శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి సూర్యపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి హాజరయ్యారు. శాసనమండలి సభ్యులు నర్సిరెడ్డి పాఠశాల- విద్యాబి ప్రమాణాలు అనే అంశంపై వక్త గా మాట్లాడారు. పాఠశాల విద్యలో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలంటే ఉపాధ్యాయులు ప్రముఖ పాత్ర పోషించాలని దానికి ప్రభుత్వం ఒక రాజకీయ నిర్ణయమైనా తీర్మానాలు చేసి కమిషన్ ఏర్పాటు చేసి దాని ప్రకారం అమలు చేయాలని తెలిపారు. విద్యా ప్రమాణాల మెరుగు చేయుటకు గత ప్రభుత్వాలు ఆపరేషన్ బ్లాక్ బోర్డ్,ఎ పెప్, డి పెప్ మొదలైన స్కీం లను ఫోన్ చేసిందని తెలిపారు విద్యలో జ్ఞానము అవగాహన అన్వయం ద్వారా విద్యా నైపుణ్యాలను పెంచవచ్చని తెలిపారు ప్రాథమిక పాఠశాలలో ఈ ప్రైమరీని ప్రారంభించడం అనుకూల అంశం కానీ ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించాలి. విద్యార్థులు ఉన్నచోట యుపిఎస్ లను హై స్కూల్స్ గా అప్గ్రేడ్ చేయాలని సూచించారు. పాఠశాల విద్యలో పెంచటలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వాలు అవసరమైన మౌలిక వసతుల కల్పన ఉపాధ్యాయుల భర్తీ అవసరానికి అనుగుణంగా చేపట్టాలని సూచించారు.సూర్యాపేట శాసనసభ్యులు గుంత కండ్ల జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ విచారంగా సమస్యలపై నిక్కచ్చిగా పోరాడే సంఘం తెలిపారు హక్కులు బాధ్యతలు సమానంగా స్వీకరిస్తూ విద్యా ప్రమాణాలు కృషికి అనునిత్యం పాటుపడే సంఘం టిఎస్యుటిఎఫ్ అని తెలిపారు ప్రభుత్వ విచారంగం పట్ల విశ్వాసం కోల్పోయే పరిస్థితి వచ్చిందని దీనికి సమాజం మొత్తం కారణమని తెలిపారు ఒకేసారి గురుకుల పాఠశాల స్థాపన తమ ప్రభుత్వంలో కొంత కష్ట సాధ్యమైందని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో అద్భుతమైన భోజనం చేసే ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు విద్య రంగాన్ని కాపాడే విషయంలో నాయకత్వానికి తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని తెలిపారు. టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు కే, జంగయ్య ప్రధాన కార్యదర్శి చావా రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు, రాష్ట్ర కార్యదర్శి జి, నాగమణి, పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కే, ఏ, మంగ, జిల్లా అధ్యక్షులు ఆర్, ధన మూర్తి, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు జి, రమేష్ బాబు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు అండ్ సోమయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్, అనిల్ కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే, యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి, శ్రీనివాసరెడ్డి, కె, అరుణ భారతి, రాష్ట్ర కమిటీ సభ్యులు జె, కమల, జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శి దామోదర్ రవీందర్, పాపిరెడ్డి, నాగేశ్వరరావు, ఆడం, వి, రమేష్, ఎస్, సోమయ్య, జిల్లా కార్యదర్శులు కమిటీల కన్వీనర్లు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు .

## నేడు విశ్వహిందూపరిషద్ (వి హెచ్ పి కామారెడ్డి జిల్లా ఆధ్వర్యములోధర్నా

**ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. సెప్టెంబర్. 29.24.**




సోమవారం నాడుఉదయం 10 గంటలనుండిలిధర్నా చౌక్ వద్దమన కామారెడ్డి లొ,(మున్సిపల్ ఆఫీస్ ముందు)హిందు బంధువులందరము, వర్గ విభేదాలు ప్రక్కన పెట్టి, వయసు తారతమ్యాలు లేకుండా, మహిళలు, యువత, వయోవృద్ధులు, ధార్మికవాదులు, ఆలయ కమిటీలు, పీఠాధిపతులు, ఆశ్రమపెద్దలు, అర్చక పురోహితులు, ధార్మిక సంస్థలు, అందరూ... మన దేవాలయాల పవిత్రతను కాపాడుకోవడానికి, మన ఆచారాలపై జరుగుతున్న దాడులను ఖండించడానికి, మన సంప్రాదాయాల గౌరవాన్ని కాపాడుకోవడానికి, మన వి హెచ్ పి ఆధ్వర్యములో జరగబోయే ఈ మహా నిరసన లొ అందరూ పాల్గొనాలి మరియు మీ గళం వినిపించాలిని విన్నవిస్తూ..విశ్వహిందూ పరిషత్ కామారెడ్డి జిల్లా..ఎవరు పాల్గొనవచ్చు? నేను హిందువుని అని అనుకునే ప్రతి బంధువు.ఏ వయసు వారూ పాల్గొనవచ్చు. అందరూ పాల్గొనవచ్చు.ధర్నా ఎలా చేద్దాం?మౌనం వీడుదాం,మన గళం విప్పుదాం,హైందవ గర్జన చేద్దాం,మన నిరసన తెలుపుదాం,భజనలు చేద్దాం,కీర్తనలు ఆలపిద్దాం...హిందువుల ఐక్యత చాటుదాంవాట్సాప్ లొ మెసేజ్ ఫార్వార్డ్ చెయ్యడం కాదు, నిజమైన క్షేత్రములో, అవసరమైనప్పుడు నిలబడి చూపెట్టాలి, అదే నిజమైన హిందువు యొక్క క్షాత్రవ లక్షణంహైందవ సమస్త సమాజాన్ని ఆహ్వానిస్తూమనందరి.కామారెడ్డి నమో వెంకటేశాయా

జై శ్రీమన్నారాయణ
జై శ్రీరామ్
జై కృష్ణయ

## మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న ఆదివారం అన్నదానం

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 148 వ వారం కార్యక్రమంలో భాగంగా. కీర్తిశేషులు మద్ది వెంకటేశ్వర రెడ్డి జ్ఞాపకార్థం వారి తల్లి గారైన శ్రీమతి మద్ది నర్సమ్మ మరియు కుటుంబ సభ్యులు పంపిన 5,000/- వితరణతో చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 200 మందికి ఉచితంగా భోజనాలు పెట్టడం జరిగింది. పేదవారికి ఈ విధంగా అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని, ప్రతీ ఒక్కరూ కూడా ముందుకొచ్చి తమ బాధ్యతగా పేదలకు సహాయం అందించాలని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ కోరారు.. ఈ కార్యక్రమంలో అన్నదాతలు మద్ది లక్ష్మీ నరసింహ రెడ్డి దంపతులు మరియు కుటుంబ సభ్యులు , పరిటాల రమణ, ముమ్మనేని అరవింద్, గొట్టిపాటి శ్రీనివాసరావు, మర్ల ప్రసాద్, పుప్పాల వెంకటరమణ, దొడ్డి రమణారావు, సూరిబాబు, కొమరవరపు రవి, పరిశుద్ధం తదితరులు పాల్గొన్నారు.

# పోచన్న ధైర్యంగా ఉండు ....

# చరవాణి లో డిసిసి అధ్యక్షుడి పరామర్శ



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**

బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పస్తం పోచయ్య భార్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో జనగామ డిసిసి ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



మరియు బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్వాల ఎల్లయ్య పిన్నింటి బాపు రెడ్డి, గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి మృతురాలికి నివాళులు అర్పించి, మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. డిసిసి ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించి, వారికి మనో ధైర్యాన్నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుర్రపు బాల్ రాజు, మండల యూత్ కాంగ్రెస్ కాంటెస్టెడ్ ప్రెసిడెంట్ ఎద్దు హరీష్,సూత్రమే రమేష్, జార్జ్, గంగరబోయిన మహేందర్, చింతల కర్ణాకర్, వెంకటేశ్వర్లు, అల్వాల ఉప్పలయ్య, కర్రే రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**



బచ్చన్నపేట మండలం, కేసిరెడ్డిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమావేశం 1995 96 ఎస్ఎస్సి మొదటి బ్యాచ్ సమావేశం ఘనంగా నిర్వహించారు. స్కూలు ప్రధానోపాధ్యాయులు బి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పూర్వ విద్యార్థులు పూర్వ ఉపాధ్యాయులు పాల్గొని స్కూల్ డేస్ ను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులతో యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆడుతూ పాడుతూ సందడి చేశారు. అనంతరం ఉపాధ్యాయులకు జ్ఞాపికలను బహూకరించి శాలువాలతో ఘనంగా సన్మానించుకున్నారు. స్కూల్ అవసర నిమిత్తం ప్రింటర్ను పూర్వ విద్యార్థులు బహూకరించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు నరసింహారెడ్డి లక్ష్మీనారాయణ రిటైర్డ్ టీచర్ ప్రభాకర్ అలీ రాజేశ్వరి టీచర్. పూర్వ విద్యార్థులు డీలర్ అజయ్, శేఖర్, సుధాకర్, కృష్ణమూర్తి, కవిత ,రేణుక తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**అందించిన కోడూరు శివకుమార్ గౌడ్**



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కొన్నె గ్రామంలో వేముల సురేష్ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు గాను ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం కోడూరు శివకుమార్ గౌడ్ అందించారు. ఈ కార్యక్రమంలో వేముల శ్రీనివాస్ కలకుంట్ల స్వామి కోల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయ దుర్గా మాత పండుగ తేదీలు ఖరారు




**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

పట్టణంలోని బతుకమ్మ కుంట ప్రాంగణంలో ఉన్న విజయదుర్గా మాత పండగలను నిర్వహణ కోసం ఆలయ ప్రాంగణంలో ఆదివారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పట్టణంలోని వివిధ సామాజిక వర్గాల పెద్దలు,వివిధ రాజకీయ పార్టీ నాయకులు,వివిధ వ్యాపార వర్గాల పెద్దలు,ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. పండగ నిర్వాహన విషయమై పురోహితులు చేసిన సూచన మేరకు గతంలో అమ్మవారి గుడికి ఎదురుగా నిర్మాణం చేసిన శివాలయం అక్కడి నుండి ఆలయ ప్రాంగణంలోని వాయువ్యం దిశలో పునర్ నిర్మాణం చేపట్టాలని పురోహితులు చేసిన సూచనలను పాటిస్తూ ప్రహరీ గోడకు నిర్మాణం భూమి పూజ చేయడం జరిగింది. ముందుగా బాల ఆలయ నిర్మాణం చేపట్టి శివాలయం లో ఉన్న స్వామి గారల విగ్రహాలను బాల ఆలయంలోకి తరలించాలని తర్వాత శివాలయ నిర్మాణం చేపట్టాలని పురోహితులు సూచించారు.

# సంపులో వేడి నీళ్లు .

**ఆశ్చర్యం కలిగించే ఈ సంఘటన ..**



**ప్రజా గొంతుక డెస్క్**

ఎక్కడైనా ఇంట్లో తవ్వుకున్న సంపులో నీరు వేడెక్కి ఆవిర్లు కక్కుతుందా ? ఆశ్చర్యం కలిగించే ఈ సంఘటన ..జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామంలో చోటు చేసుకుంది. నిడిగొండ గ్రామంలోనే మండపం వద్ద జైపాల్ రెడ్డి ఇంటిలో సంపు ఉంది. గత నెల రోజులుగా వారి కుటుంబం స్థానికంగ లేదు. ఉదయం నిడిగొండకు చేరుకున్నాడు. తన ఇంటిని శుభ్రం చేసుకుంటుండగా సంపు నీటితో అవసరం పడింది. సంపు పైన మూత తీయగానే ఒక్కసారిగా సంపు నుండి వేడి ఆవిరి బయటకు వచ్చింది. ఆ నీళ్లలో చేయి పెడితే కాలిపోయి బొబ్బలెక్కుతుంది. స్థానిక యువకులైన క్రిష్ణ, మధులు డిస్కవరీ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డికి సమాచారం అందించగా సంపును సందర్శించి క్షేత్ర పరిశోధన చేశారు.సంపుకు ఎలాంటి విద్యుత్ కనెక్షన్ లేదు. పక్కనే 10 అడుగుల దూరంలో ఉన్న చేదబావి నీటిని, సమీపంలో ఉన్న ఇతరుల ఇళ్ళల్లో ఉన్న సంపుల్లో ఉన్న నీటిని పరీక్షించారు. ఒక్క జైపాల్ రెడ్డి ఇంటిలో సంపు నీరు మాత్రమే వేడెక్కుతుందని నిగ్గు దేల్చారు. స్థానిక విద్యుత్ అధికారులకు సమాచారం అందించగా వారు వచ్చి సాల్టినేషన్ పరీక్ష చేశారు.ఆ పరీక్షలో ఏమీ తేలలేదు. సంపులోని నీటిని పూర్తిగా తీసివేసి కొత్తగా నీటిని నింపి చూస్తే మరికొంత స్పష్టత వస్తుంది.సంపులో నీరు వేడెక్కడానికి మరిన్ని కారణాలు ఉండవచ్చు. 1)సంపులో నీరు వేడెక్కడం అనే ప్రక్రియ అనేది గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారణవలన జరగవచ్చు. సంపు క్రింద క్లోరో ఫ్లోరో కార్బన్స్ మొదలగు వాయువుల ఉద్గారణం వలన భూమి అపరిసర ప్రాంతంలో వేడెక్కడం వలన ఆ సంపులోని నీరు వెడెక్కె అవకాశం ఉంది. పరిసరా ప్రాంతంలో బయోమాస్ ట్యాంక్ లీక్ కావడం వలన దానిలో వుండే వ్యర్థాల వలన ఉద్గారం అయ్యే మిథెన్ , కార్బన్ వలన కూడా సంపులో నీరు వెడెక్కవచ్చు .కృష్ణవస్తువు భూమి అంతర్భాగంలో కృష్ణవస్తువు (నల్లని వస్తువు)అనవాల్లు ఉన్నచో ఉష్ణవికిరణం అనే ప్రక్రియ వలన నీరు వేడెక్కే అవకాశాలు ఉన్నాయి. ఈ ప్రక్రియలో నీరు ఉదయం నుంచి సాయంత్రం వరకు చల్లగా ఉండాలి.కానీ నిడిగొండలో నీరు 24 గంటలు వేడెక్కడం జరుగుతుంది.శాస్త్రవేత్తలు పరిశోధించి ఈ రహస్యం చేదించాలని గ్రామస్తులు కోరారు.

# బచ్చన్నపేట మండలంలో చెరువు లు నింపాలి..

**మా ప్రాంతంలోని చెరువులు నింపకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తే ఊర్కోనేది లేదు.**



**సర్పంచుల పొరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి**

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**

తపాస్పల్లి రిజర్వాయర్ ప్రతిపాధిత ఆయకట్టు పరిధిలోని చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని చెరువులను గోదావరి జలాలతో నింపిన తర్వాతే ఇతర ప్రాంతాలకు నీటిని పంపింగ్ చేయడంలో తమకు ఎలాంటి అభ్యంతరం లేదని బి ఆర్ ఎస్ నాయకులు,రైతులు తెలిపారు. చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాలలోని చెరువులను గతంలో విధంగా నింపాలన్నారు. చేర్యాల ప్రాంత ప్రయోజనాల కోసం నిర్మించిన తపాస్పల్లి రిజర్వాయర్ ఇక్కడి రైతులకు ఉపయోగపడ్డ తర్వాత ఇతర ప్రాంతాలకు తీసుకువెళ్లితే బాగుంటుందని, సకాలంలో వర్షాలు లేక ఇప్పటికే రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాదుల అధికారలు తక్షణమే స్పందించి చేర్యాల ప్రాంత చెరువులు నింపాలని లేని పక్షంలో రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణ చందర్, కృష్ణంరాజు,నరెడ్ల బాల్ రెడ్డి,కొప్పురపుశ్రీనివాస్రెడ్డి,రాజనర్సు,మధుప్రసాద్,స్వామి, మూసిని రాజు , ప్రతాప్రెడ్డి,సిద్దిరాంరెడ్డి,ఉపేందర్రెడ్డి,నరేందర్ , షబ్బీర్, జావేద్,అజీమ్,ఫిరోజ్ మరియు రైతులు కోరుతున్నారు.

# ప్రజా సమస్యలపై నిరంతరం

# పోరాడే పార్టీ సిపిఎం పార్టీ

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య**



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**

ఆదివారం రోజున బచ్చన్నపేట మండలం కే సి రెడ్డి పల్లి గ్రామంలో సిపిఎం పార్టీ 4వ గ్రామ శాఖా మహాసభల సందర్భంగా అహల్య జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం జరిగిన శాఖ మహాసభ కు ఇమ్మడి బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించగా ఇర్రి అహల్య గారు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల ఎజెండాగా పనిచేసే సిపిఎం పార్టీని కార్యకర్తలు మరింత అంకితభావంతో పనిచేసే పార్టీని బలోపేతం చేయాలని అన్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్మికుల ప్రజల హక్కులను హరించి వేస్తుందని నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు కొనుగోలు శక్తి పడిపోయిందని ప్రజలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం పేదల పొట్టగొట్టే విధంగా ఉన్నాయని అన్నారు దేశంలో మహిళలపై రోజురోజుకు విపరీతమైన లైంగిక దాడులు అత్యాచారాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని విమర్శించారు రానున్న రోజుల్లో సిపిఎం పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసి ప్రభుత్వాలు చేసే ప్రజా వ్యతిరేక విధానాలకు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని అందుకు సిపిఎం పార్టీని ప్రజలు ఆదరించాల్సిందిగా కోరారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు సుంచు విజేందర్ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మండల కమిటీ సభ్యులు మీన్నలాపురం ఎల్లయ్య ఎడబోయిన రవీందర్ రెడ్డి ఇమ్మడి గాల్ రెడ్డి ఏళ్ల బుచ్చిరెడ్డి జైపాల్ రెడ్డి మోహన్ రెడ్డి నర్సింలు లక్ష్మణ్ తుడుం మధు అనిత తదితరులు పాల్గొన్నారు కేసిరెడ్డిపల్లి నూతన కార్యదర్శిగా బైరగోని బలరాములు బచ్చన్నపేట కార్యదర్శిగా శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

# మీకు పదవులు ఇస్తేనే

## బీసీలకు న్యాయం జరిగినట్లు..

### డిసిసి అధ్యక్షుడిపై వాక్యాలు ఖండిస్తున్నాం



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా కేంద్రంలో నిన్నటి రోజున మీడియా సమావేశం ఏర్పాటు చేసి జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి, మున్సిపల్ మాజీ చైర్మన్ వేముల సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కంచరాములు, జనగామ మార్కెట్ మాజీ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్, మాట్లాడినటువంటి మీడియా సమావేశం గురించి బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు నూకల బల్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది .సమావేశంలో పోచన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు అక్కిరెడ్డి శ్రీధర్ అధ్యక్షులు మాట్లాడుతూ నిన్నటి రోజున కంచా రాములు మాట్లాడినటువంటి విషయాలను ఖండించడం జరిగినది ఒక కంచరాములకే పదవులు ఇస్తేనే బీసీలకు న్యాయం చేసినట్టు మాట్లాడడం కరెక్ట్ కాదని , మీ వ్యక్తిగత అవసరాలకే బీసీలను వాడుకుంటున్నారని ఇంకా ఎంతో మంది బీసీలను ప్రతాపరెడ్డి ఆదరిస్తూ అత్యున్నత పదవులు ఇస్తూ బీసీలను గౌరవిస్తున్నటువంటి వ్యక్తి ప్రతాపరెడ్డి ని అలాంటి మంచి వ్యక్తిపై మీరు చేసినటువంటి వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని. ఇప్పటికైనా మీరు ఆత్మ పరిశీలన చేసుకొని, ఎవరైనా పార్టీ అధ్యక్షుని గౌరవించాలని, మీరు చేసిన తప్పిదాలను ఒప్పుకొని , పార్టీ అధ్యక్షులకు లోబడి పార్టీ ఎదుగుదలకు సహకరించాలి తప్ప లేదంటే మీరు బీసీ ముసుగులో చేస్తున్న మోసాలను బయటపెడుతూ అదే బీసీల మైన మేమంతా కలిసి మిమ్మల్ని జనగామ కేంద్రం నుంచి తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని హెచ్చరించడం జరిగినది, అదేవిధంగా కష్టకాలంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీని ఈరోజు జనగామ గడ్డమీద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలము అని చెప్పుకునే స్థితికి తీసుకొచ్చినటువంటి ప్రతాపరెడ్డి పై ఇంకోసారి మీరు ఇలాంటి తప్పుడు మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి మాట్లాడితే పార్టీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడితే మిమ్మల్ని జనగామ కేంద్రం నుంచి తరిమికొడతాం అని ఈ మీడియా సమావేశం ద్వారా హెచ్చరించడం జరిగింది,ఇట్టి కార్యక్రమంలో బచ్చన్నపేట మండలంలో గల వివిధ గ్రామాల అధ్యక్షులుగణపురం నగేష్ బాలేని రమేష్ పిట్టల నర్సిములు , మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అవధూత శ్రీనివాస్ రాగిరి సత్యనారాయణ పెనుమెల్లి వెంకటేష్ నేరెల్లి రాజయ్య ఎద్దు హరీష్ ఆరేళ్ల భాస్కర్ అరుకలా శ్రీనివాస్ సందెల రాములు వేముల భద్రయ్య, పిట్టల రాములు నీల జంపయ్య తదితరులు పాల్గొన్నారు